ప్రజాశక్తి
మంగళవారం 6 ఫిబ్రవరి 2024 5
శ్రీ సత్యసాయి

ఏపీ ఈసెట్ కన్వీనర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అనంతపురం

ఏపీ ఈసెట్-2024 కన్వీనర్‌గా ఆచార్య పిఆర్.భానుమూర్తి సోమవారం నాడు అనంతపురం జెఎన్‌టియు ఈసెట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి, జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్.శ్రీనివాస రావు , రెక్టార్ ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్‌లు తనపై నమ్మకం ఉంచి ఏపీ ఈసెట్-2024 కన్వీనర్‌గా నియమించినందుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ భాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను విసి శ్రీనివాసరావు, రెక్టార్ విజయ కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, యూనివర్సిటీ డైరెక్టర్లు సి.శోభాబిందు బి.దుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ, వర్శిటీ పిఆర్ఒ ఎం.రామశేఖర రెడ్డి, దిలీప్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ మధు సూధన రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

భానుమూర్తిని అభినందిస్తున్న విసి, తదితరులు



మె(ద)గా డీఎస్సీ..!

'జనవరి ఒకటిన ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి, దాని ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తానని' ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా హామీనిచ్చారు. దీని ప్రకారం డీఎస్సీ భర్తీ కూడా ఉంటుందని నిరుద్యోగ యువత కలలు కన్నారు. ఆచరణలో ఈ ఐదు సంవత్సరాల్లో ఒక్క డీఎస్సీ రాలేదు. తాజాగా ఎన్నికలు సమీపించిన సమయంలో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తోంది. ఇందులో జిల్లాల వారీగా భర్తీ చేయబోయే పోస్టుల వివరాలు చూసి డీఎస్సీ కోసం సిద్ధమైన నిరుద్యోగుల్లో కడుపు మండుతోంది. మెగా డీఎస్సీ అన్న పేరుతో ఇచ్చిన నోటిఫికేషన్ దగా డీఎస్సీదని మండిపడుతున్నారు.

◆ ఐదేళ్లుగా 40 వేల మంది నిరీక్షణ

◆ నాలుగు ఎస్‌జిటిలు, 191 స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో సరిపెట్టిన ప్రభుత్వం

◆ సర్కారు తీరుపై నిరుద్యోగుల ఆగ్రహం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం ఉమ్మడి జిల్లా వరకు చూస్తే గుర్తించిన ఖాళీ పోస్టులు చూసి నిరుద్యోగులు నివ్వెరపోతున్నారు. కేవలం నాలుగు ఎస్‌జిటి, 191 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు సమాచారం తెలుసుకుని మండిపడుతున్నారు. ప్రధానంగా ఎస్‌జిటి కోసం సిద్ధమైన నిరుద్యోగుల్లో తీరని నిరాశ అలుముకుంది. ఇంటర్మీడియట్ తరువాత డిఇడి చేసి కేవలం ఉపాధ్యాయ వృత్తి చేయాలన్న ఆలోచనతోనే ఇన్నేళ్ల పాటు సిద్ధమవుతూ వస్తున్నారు.

ఇప్పుడు వీరందరి ఆశలపై నీళ్లు జల్లినట్టయింది. దీంతో వారందరూ రోడ్డుపైకి వస్తున్నారు. ఇన్నేళ్ల నిరీక్షణ తరువాత ప్రభుత్వం ఈ రకంగా చేస్తుందా అంటూ మండిపడుతున్నారు. జిల్లాలో సుమారు 40 వేల మంది వరకు డీఎస్సీ కోసం ఎదురు చూసే నిరుద్యోగులున్నట్టు అంచనా. 2022 సంవత్సరంలోనే టెట్ పరీక్షకు హాజరైన వారే 28 వేల మంది ఉన్నారు. అంతకుమునుపు ఉత్తీర్ణులైన వారు దీని కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు.

ఐదేళ్లుగా సిద్ధమవుతున్నా..

సత్యసాయి జిల్లా మారుమూల గ్రామం మాది. ఉపాధ్యాయ వృత్తిలో చేరాలని ఇంటర్మీడియట్ తరువాత డీఎడ్ పూర్తి చేసి నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాను. అందుకోసం అనంతపురం నగరంలో గది అద్దెకు తీసుకుని చదువుతున్నాను. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పడని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తూ వచ్చాను. తీరా ఎన్నికల సమయం ఆసన్నమైందనగా ఇప్పుడు నోటిఫికేసన్ ఇచ్చారు. ఈ నోటిఫికేషన్‌లో కేవలం నాలుగు ఎస్‌జిటి పోస్టులే ఇచ్చారు. అందులోనూ ఒకటి కన్నడ, మరోకటి ఉర్దూ , మరో రెండు రిజర్వు కేటగిరిలో ఉన్నాయి. ఇక తమకు ఏ రకంగానూ ఉద్యోగమొచ్చే అవకాశమేలేదు. సాధారణంగా ఎప్పుడూ ఎస్‌జిటి పోస్టులు అధికంగా ఉండి స్కూల్ అసిస్టెంట్‌పోస్టులు తక్కువగా ఉండేవి. ఇప్పుడు ఇవి పూర్తిగా తగ్గించేయడంతో దీని కోసం సిద్ధమైన తమ జీవితాలు పూర్తిగా నాశనం అయ్యాయి.

రాజు , నిరుద్యోగ యువకుడు

ముఖ్యమంత్రి దేనికి 'సిద్ధం'

నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలుపుకోకుండా ఇప్పుడు సిద్ధమంటూ పర్యటనలను ముఖ్యమంత్రి చేపడుతున్నారు. ఆయన దేనికి సిద్ధమో చెప్పాలి. ప్రతి ఏటా ఇస్తామన్న జాబ్ క్యాలెండర్ ఎందుకు ప్రకటించలేదో చెప్పాలి. ఐదేళ్లుగా డీఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తూ వచ్చారు. దానికి కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటూ ఉన్నారు. 23 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఆరు వేలతో సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాలో చూస్తే ఎస్జీటీ నాలుగు పోస్టులు మాత్రమే ఉన్నాయి. దీని వలన నిరుద్యోగులు ఎంతో నష్టపోనున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి

డాక్టర్ గేయానంద్, మాజీ ఎమ్మెల్సీ

మాట నిలుపుకోమంటే కేసులా

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలుపుకొమ్మని నిరసన తెలిపితే వారిపై కేసులు పెడుతున్నారు. కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం చేయడం సరైంది కాదు. నాలుగున్నరేళ్లుగా నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారు. ఇలాంటి వారిని ప్రభుత్వం మోసం చేయడం సరికాదు. ఇప్పటికైనా మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఇది కొత్తగా అడుగుతున్న డిమాండ్ కాదు...ఇచ్చిన మాటనే నిలుపుకొమ్మని కోరుతున్నాం.

బాలకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వివిధ సమస్యలపై స్పందన గ్రీవెన్స్‌లో ప్రజలు అందించే ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ కొండయ్యతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 278 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ స్వీకరించిన అర్జీలను పరిశీలించి నిర్ణీత కాలంలోగా వాటికి పరిష్కారం చూపాలని ఆదేశించారు. అర్జీలు మళ్లీమళ్లీ రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. కులగణన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో కొత్తగా ఎంపిడిఒలు, తహశీల్దార్లు బాధ్యతలు స్వీకరించారన్నారు. ఎన్నికలకు సంబంధించి ఆఫీసర్లు, సెక్టర్ ఆఫీసర్లు, పోలింగ్ స్టేషన్లలో అన్ని మౌలిక వసతులు ఉన్నాయో లేదో క్షేత్రస్థాయిలో గుర్తించి నివేదికలను ఈనెల 9వ తేదీలోపు తనకు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. 9వ తేదీన ఎన్నికల సంబంధించిన వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయ నోడల్ అధికారి శివారెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారునితో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

నులిపురుగులను నివారిద్దాం

ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ కోసం నిర్వహించే నులిపురుగులను నిర్మూలిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు సూచించారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ కొండయ్య, డిఎంఅండ్ హెచ్ఒ ఎస్‌వి.కృష్ణారెడ్డితో కలిసి సోమవారం విడదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగులను నివారించడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని పెంచవచ్చున్నారు. అందులో భాగంగానే ఈ నెల 9న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు అందరికీ అల్బెండజోల్ మాత్రలను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిహెచ్ తిపేంద్ర నాయక్, తిప్పయ్య, డిపిఎం కుళ్లాయప్ప పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన కమిషనర్

◆ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం ◆ నూతన కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి

చైర్‌పర్సన్ ఇంద్రజను కలిసి బొకే అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా శ్రీకాంత్ రెడ్డి సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం కమిషనర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కమిషనర్ తన ఛాంబర్‌లో మున్సిపల్ ఎంఈ వెంకటరమణ, డిఈలు బాలసుబ్రమణ్యం, వాణి, ఎఈలు నాగేంద్ర, జనర్దాన్‌తో పాటు ఎసిపి సునీల్, మేనేజర్ రామాంజినేయులు, ఆర్ఒ సుధాకర్, ఆర్ఐలు రాము, జకావుల్లా, ఇతర విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఆయన్ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సర్, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

'అధికారం'తో ఇసుక దోపిడీ

పెన్నా నది వద్ద యంత్రాలను అడ్డుకుని ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

పెన్నానది వద్ద ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న టిడిపి

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి మంత్రులు, నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇసుక రీచ్‌ల పేరుతో పెన్నానదిలో ఇసుకను అక్రమంగా కర్నాటకకు తరలిస్తున్నారని టిడిపి నాయకులు ఆరోపించారు. హిందూపురం రూరల్ మండలం అప్పలకుంట గ్రామ సమీపంలోని పెన్నా నదిలో ఇసుక రీచ్ పేరుతో జెసిబి, ఇటాచీలు, టిప్పర్లతో తరలిస్తున్న ఇసుక రవాణాను గ్రామస్తులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ అండతో ఒక ప్రయివేటు సంస్థ(ప్రతిమ ఇన్ఫోసిస్) ఇసుక రీచ్‌కు అనుమతులు పొందిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పగలు తేడా లేకుండా టిప్పర్లు పెద్ద లారీలలో ఇష్టానుసారంగా ఇసుకను అక్రమంగా కర్నాటక రాష్ట్రానికి తరలిస్తున్నారని చెప్పారు. అక్రమ ఇసుక రవాణాకు పోలీసులు, అధికారులు దగ్గరుండి ప్రోత్సహించడం విచాకరం అన్నారు. సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం ఒక ట్రాక్టర్ ఇసుక కావాలన్న దొరకడం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సైతం ఇసుక దొరకడం లేదన్నారు. అక్రమ ఇసుక రవాణాతో పెన్నా నది చుట్టూ భూగర్భ జలాలు అడుగంటి వేలాది ఎకరాలకు నీరులేక బీడుగా మారే ప్రమాదం ఏర్పడిందన్నారు. అధికారులు స్పందించి ఇసుక రవాణాను అడ్డుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ కుమార్, అంజినప్ప, ఆనంద్ కుమార్, రాము, ఆదినారాయణ, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో మార్చి 3న 'జలకవనం'

జలకవనం పోస్టర్లను విడుదల చేస్తున్న సాహితీస్రవంతి జిల్లా కన్వీనర్ హరి, ప్రిన్సిపాల్ ప్రగతి తదితరులు

ప్రజాశక్తి -పెనుకొండ

కవికాకి కోగిర జైసీతారామ్ శతజయంతిని పురస్కరించుకుని సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల 'జలకవనం' కార్యక్రమాన్ని మార్చి 3వ తేదీన శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్లను సోమవారం నాడు పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో విడుదల చేశారు. సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సాహితీ స్రవంతి రాష్ట్ర కమిటీ సభ్యురాలు డా॥ఎం.ప్రగతి ముఖ్య అతిథిగా హాజరై బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడుదశాబ్దాలు గడిచినా తాగు,సాగునీటిని ప్రజలకు అందించలేని స్థితిలో పాలకులు ఉండడం సిగ్గు చేటన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలూ తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటు న్నాయని తెలిపారు. ఏ ఒక్క ప్రాజెక్టునూ సకాలంలో పూర్తిచేయక పోవడం ఈ నీటి బాధలకు కారణం అన్నారు. వేసవి ప్రారంభం అవుతున్న తరుణంలో తాగడానికి కూడా నీళ్లు దొరకని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కవులు, కళాకారులుగా నీటి బాధల్ని ప్రజలకు తెలియ జేయాల్సిన అవసరం ఏర్పడింద న్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ స్థాయి "జలకవనం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

25 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం

పెనుకొండలో గగన్‌మహల్ కేంద్రంగా మార్చి 3వ తేదీన జలకవనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా సాహితీ స్రవంతి కన్వీనర్ ఎ.హరి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఏప్రాంతమైనా.. ఏ జిల్లా అయినా.. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా పాల్గొని జలకవనంలో కవితలు, పాటలు, పద్యాలు వినిపించవచ్చునని తెలిపారు. ఇందులో పాల్గొన్న ప్రతిఒక్కరికీ సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తామన్నారు. జలకవనంలో విచ్చిన కవితలు, పాటలు, పద్యాలు అన్నింటినీ కలిపి సంకలనం తెస్తామన్నారు. పాల్గొనాలనుకునే కవులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5గంటల లోపు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం ఏ.హరి 9491355000, రాజశేఖర్‌రెడ్డి 944508510 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి కోకన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు రామన్న, వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, కోగిర జయచంద్ర, విద్యార్థినులు పాల్గొన్నారు.

'ఓనమాలు నేర్పిన పార్టీకే ద్రోహం'

మంత్రి పెద్దిరెడ్డిపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

ప్రజాశక్తి-హిందూపురం

రాజకీయ ఓనమాలు నేర్పిన పార్టీకే ద్రోహం చేసి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలు ఆగ్రహానికి గురికాక తప్పదని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రలో జగన్, తెలంగాణలో కెసిఆర్ చీకటి ఒప్పందం కుదుర్చుకుని రాష్టాన్ని విడగొట్టారన్నారు. అధికారం కోసం పూర్తి స్థాయిలో ఎంపీలను ఇస్తే విభజన రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్మోహన్‌రెడ్డి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేవలం వ్యక్తిగత కేసులను మాఫీ చేసుకోవడం కోసం ఆయన ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారన్నారు. ఇలాంటి విషయాలను చెప్పాల్సిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదం అన్నారు. కాంగ్రెస్ ఎప్పటికీ నిలిచి ఉండే పార్టీ అన్నారు. వైసిపి షర్మిళ ఆరోగ్యం సరిగా లేక పోవడంతో మడకశిర పర్యటన రద్దు అయ్యిందన్నారు. త్వరలోనే ఆమె మడకశిరాకు వస్తారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జమీల్, అమానూల్లా, ఫయాజ్, వంశీ, మహెబూబ్ బాషా, తిరుపాల్, అయాజ్, ఇమ్రాన్, రామాంజి పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-హిందూపురం

డివిజన్ స్థాయిలో పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టిములేషన్ సాఫ్ట్‌వేర్ శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒ గంగప్ప మాట్లాడుతూ స్టిములేషన్ సాఫ్ట్‌వేర్ శిక్షణలో గణితం, ఫిజికల్ సైన్స్, బయాలజీ సబ్జక్టులపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్, ఎంజీఎం హెచ్ఎం సామ్రాజ్యం, రిసోర్స్ పర్సన్‌లు మాలిక్, కిరణ్, కిషోర్, హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోడ పత్రికలను విడుదల చేస్తున్న మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు

ఆరోగ్యం ప్రజల హక్కు

ప్రజాశక్తి-హిందూపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరికీ ఆరోగ్యం హక్కుగా కల్పించాలని ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రెప్రెజెంటేటివ్స్ యూనియన్ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక ఇందిరా పార్కులో యూనియన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్, రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైట్ టూ హెల్త్ నినాదంతో ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ సమావేశాలు, రాష్ట్ర సమావేశాలు విజయవాడలోని ఎంబీవీకే భవన్‌లో జరుగుతాయన్నారు. మందుల మీద జీఎస్టీ తీసివేయాలని, వైద్య పరికరాల మీద జీఎస్టీ ఎత్తేయాలన్నారు. నకిలీ నాసిరకం మందులను అరికట్టాలన్నారు. మందుల ధరలను నియంత్రణ చట్టంలోకి తీసుకురావాలని కోరారు. సేల్స్ ప్రమోషన్ యాక్ట్ అమలు చేయాలన్నారు. అనైతిక వ్యాపారాలను అరికట్టాలన్నారు. మెడికల్ రెప్స్‌కు సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యూనియన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రామ్మూర్తి, కోశాధికారి మునీర్, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం' కార్మికుల ధర్నా

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తిత-కొత్తచెరువు

జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీల జిల్లా అధ్యక్షులు నారాయణ డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించచాలని కోరుతూ సోమవారం స్థానిక డిఇఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు, ప్రతినెలా 5వ తేదీ లోపు వేతనాలు, బిల్లులు, ఒకొక్కరికి మెస్ ఛార్జీ రూ. 20, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, వంట చేయడానికి మౌలిక సదుపాయాలు, గుర్తింపుకార్డులు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, సెలవులు, యూనిఫాం, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. డిఇఒ కార్యాలయ ఎడి రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, కార్మికులు గంగమ్మ, సరస్వతి, కామాక్షి, లక్ష్మీదేవి, రమేష్, పాల్గొన్నారు.

ఎడికి రామకృష్ణకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

7న కదిరిలో 'జయహో బిసి'

కదిరి అర్బన్ : ఈ నెల 7వ తేదీ పట్టణంలోని ఎస్వీ ఫంక్షన్ హాలులో టిడిపి ఆధ్వర్యంలో 'జయహో బిసి' సభ నిర్వహిస్తున్నట్లు పట్టణ బిసి సంఘం అధ్యక్షులు ఖాదరబాద్ నాగప్ప తెలిపారు. నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. బిసి సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఒడిసి ఎస్ఐగా వంశీకృష్ణ

ఓబుళదేవరచెరువు : నూతన ఎస్ఐగా వంశీకృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి బదిలీ కావడంతో ముదిగుబ్బలో పనిచేస్తున్న వంశీకృష్ణ ఇక్కడికి వచ్చా రు. నూతన ఎస్ఐను ఎఎస్ఐ కిషోర్‌రెడ్డి, పోలీసులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

డిటిఎఫ్ పోస్టర్ల విడుదల

ఓబుళదేవరచెరువు : మండలంలోని కొండకమర్ల ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) రజతోత్సవాల పోస్టర్‌ను మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహులు, సోమశేఖర్‌నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గౌస్‌లాజమ్, ఉపాధ్యాయులు విడుదల చేశారు. గౌస్ లాజమ్ మాట్లాడుతూ డిటిఎఫ్ రజతోత్సవాలను ఈ నెల 10, 11 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ నాయక్, మునేనాయక్, షబినా, అతావుల్లా, నాగరాజు, మాధవి, భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు.

చింతఫల సాయం వేలం

అమరాపురం : మండలంలోని హేమావతి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచి తిప్పేస్వామి ఆధ్వర్యంలో చింతఫల సాయం వేలంపాట నిర్వహించారు. ఇందులో గ్రామ పంచాయతీకి రూ. 37,500 ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి భార్గవి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మంజునాథ, డీలర్ బైరప్ప, నరసింహమూర్తి, శివన్న, కదిరప్ప, సన్న రంగప్ప, ఎంపిటిసి జయరాం, నంజుండప్ప పాల్గొన్నారు.

రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ

అమరాపురం : గతేడాది మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారిలో 18 మంది రైతులకు సోమవారం ట్రాన్స్‌ఫార్మర్లను ఎఇ సిద్దేశ్వర పంపిణీ చేశారు. ఎఇ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలపై నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

నేడు వైసిపి సమావేశం

అమరాపురం : మండలంలోని హేమావతి గ్రామంలో మంగళవారం స్థానిక వైసిపి నాయకులు భవిష్యత్తుపై కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు కోర్ కమిటీ సభ్యులు రాజేష్, వీరక్యాతరాయప్ప, ఎంపిటిసి హనుమంతరాయ, గగన్ తన్వీర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరవుతున్నట్లు తెలిపారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

గాండ్లపెంట : స్థానిక ఎంఆర్‌సి భవన్‌లో మెసెంజర్‌గా పని చేస్తున్న జంపాల వెంకటరమణ రిపబ్లిక్ డే వేడుకల్లో కలెక్టర్ అరుణ్‌బాబు నుంచి అవార్డు అందుకున్నారు. దీంతో వెంకటరమణను సోమవారం స్థానిక ఎంఆర్‌సి భవన్‌లో ఎంఇఒ కృష్ణనాయక్, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, వైవి సుబ్బారెడ్డి, రమేష్, షంషేర్, సిబ్బంది అంజి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద పోలీస్ భద్రత కల్పించాలి

లేపాక్షి : స్థానిక ప్రఖ్యాత దుర్గావీరభద్రస్వామి ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులు, ఆలయ భద్రత కోసం ఆలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రమానందన్ డీఎస్పీ కంజాక్షన్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన డీఎస్పీ వారం రోజుల్లోపు సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు.

ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలని వినతి

కొత్తచెరువు : స్థానిక ఉర్దూ పాఠశాలలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని కోరుతూ సోమవారం డిఇఒ మీనాక్షికి మానవ హక్కుల సంఘం నాయకుడు పాపన్న వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 40 మంది విద్యార్థులు చదువుతున్నారని, ట్రాన్స్ ఫార్మర్ చేతికందే ఎత్తులో ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

గుడిబండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బంగారం తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తే సహించం

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

ఉద్యోగ, ఉపాధ్యాయులపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని ఎస్‌టియు స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోనంకి చంద్రశేఖర్ కోరారు. మండలంలోని వంగంపల్లి హెచ్‌ఎం ం గోపిని దూషించి పాఠశాలకు తాళం వేయడం చట్ట వ్యతిరేకమని, వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేయకపోవడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లాలో తహశీల్దార్ హత్య ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పరాకాష్ట అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఆపడానికి సర్కారు చర్యలు తీసుకోవాలని లేదంటే ఉద్యోగులే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

110 సెల్‌ఫోన్లు రికవరీ : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే సత్వరమే బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. గతంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సోమవారం ఎస్పీ కార్యాలయంలో సంబంధిత వ్యక్తులకు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం రూ. 22 లక్షల విలువ చేసే 110 సెల్‌ఫోన్లతో పాటు ఇప్పటి వరకూ మొత్తం రూ. 70 లక్షల విలువ చేసే 348 సెల్‌ఫోన్లను రికవరీ చేసి సంబంధిత వ్యక్తులను అందజేశామన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి సెల్‌ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచించారు. పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు తెలుసుకొని కొనుగోలు చేయాలన్నారు. టెక్నికల్ విభాగం వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, రవి, గంగాధర్, షాకీర్, నాగార్జున, రెహ్మాన్‌లను ఎస్పీ అభినం దించారు. అనుమానాస్పద వ్యక్తులపై సమీప పోలీస్‌స్టేషన్ లేదా ఎస్పీ 63058 00426 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

కార్యక్రమంలో ఎఎస్పీ ఎన్.విష్ణు, ఎస్‌బి ఇన్‌ఛార్జి సిఐ బాల సుబ్రహ్మణ్యంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు ప్రజల మన్ననలు పొందాలి : ఎస్పీ

పోలీసులు సమర్థవంతంగా పని చేసి ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెంచాలని ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. ఎలక్షన్ కమిషన్(ఈసీ) ఆదేశాల మేరకు తిరుపతి, చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి పలువురు సిఐలు, ఎస్ఐలు బదిలీపై జిల్లాకు వచ్చారు. వారు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేలు

తలుపుల
పి.రామకుమారి

బత్తలపల్లి
శివశంకర్‌నాయక్

చిలమత్తూరు
భాగ్యలత

గోరంట్ల
అక్బాల్‌బాషా

కొత్తచెరువు
ఎ.కళావతి

బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్లు

ప్రజాశక్తి విలేకరులు : సార్వత్రికల ఎన్నికల బదిలీల్లో భాగంగా జిల్లాకు వచ్చిన పలువురు నూతన తహశీల్దార్లు సోమవారం వారి వారి మండలాల్లో బాధ్యతలు చేపట్టారు. తలుపుల–పి.రామకుమారి, కొత్తచెరువు –ఎ.కళావతి, చిలమత్తూరు – భాగ్యలత, బత్తలపల్లి – శివశంకర్‌నాయక్, పుట్టపర్తి – వేణుగోపాల్, ముదిగుబ్బ – సరస్వతి, రొద్దం – ఎం.లక్ష్మీనారాయణ, గోరంట్ల – అక్బాల్‌బాషా, ధర్మవరం – ఎన్ఎ.రమేష్ బాధ్యతలు స్వీకరించారు.

ముదిగుబ్బలో సరస్వతికి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

రొద్దంలో లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

భవన నిర్మాణ కార్మికుల అర్ధనగ్న నిరసన

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

సమస్యలను పరిష్కరించడంలో అధికారుల తీరును నిరసిస్తూ సోమవారం భవన నిర్మాణ కార్మి కులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. తహశీల్దార్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు చేస్తు న్న దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు కట్టించి ఇవ్వాలని, న్యాయమైన కోర్కె లు తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కుళ్లాయప్ప, కార్యదర్శ శ్రీరాములు, కిష్టప్ప, కేశవ, రమణ, సూరి, రవి, శ్రీనివాసులు, మహేష్, సురేంద్ర, చాంద్‌బాషా, అంజనప్ప, నాగ రాజు, వెంకటేష్, సూర్యనారాయణ, అల్లా బక్షు, అలీ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు

టిడిపితోనే ఉప్పర్ల అభివృద్ధి

ప్రజాశక్తి-హిందూపురం

టిడిపితోనే ఉప్పర్లు అన్ని విధాలా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉప్పర్ల సమస్యలు, స్థితిగతుల గురించి టిడిపి అధినేత చంద్రబాబుకు బాగా తెలుసు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం జిల్లా సగర సాధికార కన్వీనర్ కేహెచ్ వెంకటనారాయణ అధ్యక్షతన హిందూపురం పార్లమెంటు 'బిసిల భరోసా బాట' సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో సగరులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందాయన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సగరులను అన్ని రంగాల్లో అణిచివేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో సగరులంతా టిడిపికి అండగా ఉండాలన్నారు. అంతకుముందు ఉప్పర్లు ఆటోనగర్‌లో ఉన్న భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడి నుంచి ర్యాలీగా టిడిపి కార్యాలయం చేరుకున్నారు. సమావేశంలో రాష్ట్ర సగర సాధికార మెంబర్ బి.గోపాల కృష్ణ, గజ్జల గణేష్, చంద్రశేఖర్, ఎంపిటిసి గంగాధర్, రామప్ప, రామన్న, నారాయణ స్వామి, నరసింహప్ప, సంజీవప్ప, శీన పాల్గొన్నారు.

వడ్డే ఓబన్నకు నివాళి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని శ్రీకంఠపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహానికి సోమవారం వైసిపి నాయకులు వేణురెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డెర ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న అని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, టౌన్ బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్, కాణిపాకం టెంపుల్ డైరెక్టర్ రవీంద్రుడు, టౌన్ మైనారిటీ కన్వీనర్లు అయూబ్ బేగ్, షాజహాన్, టౌన్ బి బ్లాక్ ఎస్సీ సెల్ కన్వీనర్ నవీన్, టౌన్ ఏ బ్లాక్ మహిళ విభాగం కన్వీనర్ భాను, వార్డు ఇంఛార్జ్ డిష్ చాంద్ బాషా, ఫరూక్, మల్లికా భాను, ధాదు, నాయకులు నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, రామ్మూర్తి, నందమూరి నగర్ మోహన్, వడ్డే మురళి కష్ణ, వెంకటేష్, చరణ్, మురళి, గంగాధర్, నవీన్, వడ్డెర సంఘం నాయకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఛైర్‌పర్సన్, వైసిపి నాయకులు

వాల్మీకి శివశంకర్‌కు ఎంపి టికెట్ కేటాయించాలి

ప్రజాశక్తి-హిందూపురం

వాల్మీకి శివశంకర్‌కు హిందూపురం పార్లమెంటు టిడిపి టికెట్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ట్రక్స్, డ్రైవర్స్, వర్కర్ల హెల్ప్‌లైన్ నాయకులు కోరారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన నూతన చట్టంతో ట్రక్కు యజమానులతో పాటు డ్రైవర్లు సైతం వారి వాహనాలను బయటకు తీయని పరిస్థితి ఉందన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా తాము చేస్తున్న ఉద్యమానికి జిల్లా సారధిగా శివశంకర్ ఉండి ఉద్యమాన్ని నడిపిస్తున్నారన్నారు. టిడిపి అధిష్టానం శివశంకర్‌కు టికెట్ కేటాయిస్తే తాము 60వేల కుటుంబాలు ఉన్నామని, అందరం కలిసి గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో నాయకులు సాధిక్, అజ్మత్‌ఖాన్, ఆరిఫ్‌ఖాన్, గంగధరప్ప, రామాంజి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

చేనేత బాధిత కుటుంబాలకు 'ఆపన్నహస్తం'

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ప్రభుత్వం ఆపన్నహస్తం అందించింది. రూ. 5 లక్షల చొప్పున 15 కుటుంబాలకు పరిహారం విడుదల చేసింది. దీంతో సోమవారం బాధితుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పరిహారం చెక్కులు అందజేశారు. బాధిత కుటుంబాల పిల్లల చదువు బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్‌ఛైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు జింకా కంబగిరి, నాయకులు చందమూరి నారాయణరెడ్డి, బడిమెల మూర్తి, కాచర్ల అంజి, కోటిరెడ్డి బాలిరెడ్డి, తరుణికంటి రమేష్, చాంద్‌బాషా, చిల్లా భాస్కర్‌రెడ్డి, బడన్నపల్లి కేశవరెడ్డి, జేసీబీ రమణ, గోరకాటి పురుషోత్తంరెడ్డి, తోపుదుర్తి వెంకటరాముడు. ఎస్పీ బాషా, కడప రంగస్వామి, బాలంగోపాల్, చింతా యల్లయ్య, సరితాల బాషా, కత్తి పెద్దన్న, శంకర, యుగంధర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ఆశా వర్కర్ల సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి-కదిరి అర్బన్

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆశా వర్కర్లు తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లు గా గుర్తింపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్, సంక్షేమ పథకాలు అమలు, ఆశా వర్కర్ల నియా మకాలు ప్రభుత్వమే చేపట్టాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు వేదవతి, అనిత, జ్యోతి, రమ్య, మహాలక్ష్మి, సిఐటియు నాయకులు జగన్మోహన్, బాబ్‌జాన్ పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : ఆశా వర్కర్ల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ బాల ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య ఆశా వర్కర్ల సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో పిహెచ్‌సి లీడర్లు మహాలక్ష్మమ్మ, కళావతి పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశా వర్కర్లు

ఎన్నికల ముందు దగా డీఎస్సీ : కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

నాలుగున్నరేళ్లుగా నిరుద్యోగులను దగా చేసిన సిఎం జగన్ ఎన్నికల ముందు డీఎస్సీ పేరుతో డ్రామా ఆడుతున్నారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఏటా మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పిన జగన్ నిరుద్యోగులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 21 వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6,100 పోస్టులను భర్తీ చేయడం నిరుద్యోగులు, ప్రజలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. వైసిపి పాలనలో ఉద్యోగాలు, పెట్టుబడులు కనిపించవు కానీ గంజాయి మాత్రం ఎక్కడ చూసినా దొరుకుతోందన్నారు. రాజకీయ కక్షలు, సాధింపుల కోసం పోలీసులను ప్రయివేటు సైన్యం ఉపయోగించుకున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులను మోసం చేస్తూ, ఏపిని గంజాయిప్రదేశ్‌గా మార్చిన జగన్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

జగన్‌కు చెక్ పెడదాం.. టిడిపిని గెలిపిద్దాం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పాలనకు చెక్ పెట్టి టిడిపి జెండా ఎగురవేద్దామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్ ప్రజలను కోరారు. టిడిపి ప్రచార కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని 40వ వార్డు గుట్టకిందపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి టిడిపి సూపర్ సిక్స్, మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి పాలనలో వైఫల్యాలను ప్రజలకు వివరించారు. పట్టణంలో రహదారుల మరమ్మతులు కూడా చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. వచ్చేది చంద్రబాబు ప్రభుత్వమేనని, గతంలో మాదిరిగానే రేషన్ కార్డుదారులకు అన్ని రకాల నిత్యావసర సరుకులు చౌకదుకాణాల్లో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, అశోక్, మాధవరెడ్డి, గోసల శ్రీరాములు, కరెంటు ఆది, జిలకర శీన, మారుతీస్వామి, శీన పాల్గొన్నారు.

రత్నాకర్‌ను కలిసిన నూతన కమిషనర్

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన ఎం.అంజయ్య శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు ఆర్‌జె.రత్నాకర్‌ను సోమవారం రత్నాకర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చారు. కమిషనర్‌కు రత్నాకర్ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి పట్టణంలో చేపట్టాల్సిన మౌలిక వసతులపై చర్చించారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన ఆర్డీవో

ధర్మవరం టౌన్ : నూతన ఆర్డీవోగా ఎం.వెంకట శివారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లాలో డ్వామా పిడిగా ఉన్న ఈయన బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రమేష్‌రెడ్డి సీసీఎల్ఏ విజయవాడకు వెళ్లారు.

వాహనాల తనిఖీ

కదిరి అర్బన్ : మద్యం తాగి వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని ఎస్ఐ బాబ్‌జాన్ హెచ్చరించారు. ఎస్ఐ సోమవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనం ఇచ్చినా, మైనర్లు వాహనం నడిపినా నేరమన్నారు. అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులన్నీ కచ్చితంగా ఉండాలన్నారు. త్రిబుల్ డ్రైవింగ్, మొబైల్ డ్రైవింగ్ మానుకోవాలని వాహనదారులకు సూచించారు.

ఆర్‌బికె ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలి

కదిరి టౌన్ : బాపట్ల జిల్లాలో ఆర్‌బికె ఉద్యోగి ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌బికె ఉద్యోగుల సంఘం నాయకులు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముందుగా పట్టణంలోని రోడ్లు భవనాలు అతిథి గృహం నుంచి కాలేజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆర్‌బికె ఆత్మహత్యకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలన్నారు. ఆర్‌బికె సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

పుట్టపర్తి క్రైమ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై రాష్ట్ర మహిళా కార్యదర్శి, మెప్మా అధ్యక్షురాలు సాయిలీలారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాల్గవ విడత 'ఆసరా' నిధుల విడుదల సందర్భంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గోకులంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. సాయిలీలారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మహిళా అధ్యక్షురాలు కవితరెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి, సిఒ ఆదినారాయణ, పలు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన మహిళలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

పెనుకొండ : వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ విమర్శించారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు, రైతాంగం కోసం సాగునీటి ప్రాజెక్టులు, సబ్సిడీలు ఇవ్వలేని రాయలసీమ ద్రోహి సిఎం జగన్ అన్నారు. ప్రత్యేకహోదా సాధించలేని, రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టు పెట్టిన సిఎం జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్‌సి, సిపిఎస్, మద్యపాన నిషేధం, అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు, రాయలసీమ అభివృద్ధి, ఇలా ఏ హామీని నెరవేర్చకుండా ప్రజలను నిండా మోసం చేసిన ప్రజా ద్రోహి జగన్ అన్నారు. ప్రజల కష్టాలు పోవాలన్నా, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోవాలన్నా చంద్రబాబు సిఎం కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.

నల్ల నేరేడు చెట్లు దగ్ధం

కొత్తచెరువు : మండలంలోని బైరాపురం పంచాయతీ ఓబుళదేవరచెరువు గ్రామానికి చెందిన రైతు నారాయణప్ప పొలంలో సాగుచేసిన నేరేడు చెట్లకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 200 చెట్లు, డ్రిప్పు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధిత రైతు తెలిపిన వివరాలు.. బైరాపురం పొలంలో నాలుగున్నర ఎకరాల్లో 12 ఏళ్ల నుంచి ఈ చెట్లను పెంచి ఉపాధి పొందుతున్నారు. సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఇక్కడున్న చెట్లు డ్రిప్పు పూర్తిగా దగ్ధమయ్యాయి. పుట్టపర్తి ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి జరిగిన నష్టంపై తహశీల్దార్‌కు నివేదిక అందజేశారు.

భర్త కనిపించలేదని ఫిర్యాదు

కదిరి అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని సున్నపుగుట్ట తండాలో నివాసం ఉంటున్న గులాబ్ జాన్ భర్త ఖాదర్‌బాషా కనిపించడం లేదని సోమవారం ఫిర్యాదు చేసినట్లు అప్‌గ్రేడ్ స్టేషన్ సిఐ మోహన్ తెలిపారు. ఖాదర్‌బాషా ఈ నెల 1వ తేదీ నుంచి కనిపించడంలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

మంత్రి గన్‌మెన్‌పై పాత్రికేయుల ఫిర్యాదు

పెనుకొండ : మంత్రి ఉషశ్రీచరణ్ గన్‌మెన్‌పై పెనుకొండ మీడియా ప్రతినిధులు సోమవారం సబ్ కలెక్టర్ అపూర్వభరత్, డీఎస్పీ బాజీజాన్ సైదాలకు ఫిర్యాదు చేశారు. పాత్రికేయులు మాట్లాడుతూ శనివారం సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామంలో మీడియాపై దురుగా ప్రవర్తించిన మంత్రి గన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పాత్రికేయులు శివప్రసాద్, ప్రకాష్‌గౌడ్, చంద్రమౌళి, ప్రసాద్, ఆదినారాయణ, అరుణ్‌కుమార్, మధు, కిరణ్‌కుమార్, లక్ష్మికాంత్‌రెడ్డి, హరికృష్ణ, చంద్ర, చరణ్, మహేష్ ఉన్నారు.

ఎంఇఒల జిల్లా కార్యవర్గం ఎన్నిక

పుట్టపర్తి రూరల్ : స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో సోమవారం జిల్లాలోని ఎంఇఒ–2లతో సమావేశం నిర్వహించి జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవిచంద్ర ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వై.రవిచంద్ర కుమార్, గౌరవాధ్యక్షులుగా కే.గోపాల్, కోశాధికారిగా బి.గోపాల్, అసోసియేట్ అధ్యక్షులుగా బి.శ్రీనివాసులు, అదనపు ప్రధాన కార్యదర్శిగా సల్మాన్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, మహిళా ప్రతినిధులు, జాయింట్ సెక్రటరీ, రాష్ట్ర ప్రతినిధులు, వైస్ ప్రెసిడెంట్‌లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

In the court of the Senior civil Judge Penukonda
H.M.O.P. No: 56/2023

Between
P. Ramesh ...Petitioner
And
K.Anitha ...Respondent

పై నెంబరు లోని H.M.O.P ప్రతివాదికి నోటీసు

To
K. Anitha w/o P. Ramesh, D/o kalapalli Anjineyulu, 22 years, House wife, Pathikuntapalli (V) Somandepalli (M) Sri Sathya Sai (Dist)

ఇందుమూలముగా మీకు తెలియజేయడం ఏమనగా పై నెంబరు గల H.M.O.P లోని అర్జీదారుడు P.Ramesh మీతో జరిగిన వివాహమును రద్దు చేస్తూ విడాకులు మంజూరు చేయమని పై అర్జీ మీపై కోర్టులో దాఖలు చేసినారు. మీకు ఎన్ని సార్లు నోటీసు పంపించిన మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున సదరి అర్జీ మీ హాజరు నిమిత్తం 08/02/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. కావున సదరు తేది నాడు మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షంగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(By Order of The Court)
Md.ASIF,
Advocate, Penukonda

ఆలయానికి రూ. లక్ష విరాళం

కదిరి టౌన్ : గాండ్లపెంట మండలంలోని మలమీదపల్లి పంచాయతీ కన్నంమరిపల్లిలో నిర్మాణంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం వైసిపి బిసి విభాగం ఉపాధ్యక్షులు డా. బత్తల హరిప్రసాద్ రూ. లక్ష విరాళం అందజేశారు. గ్రామాల్లో దాదాపు 50 కుటుంబాలు బత్తల ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. చేరిన వారిలో దొడ్డప్ప, రామయ్య, శాంతమ్మ, చంద్ర, పూజారి వెంకటప్ప, శ్రీనివాసులు నాగేంద్ర, గురమ్మ, శంకరప్ప, ఉన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తాతం జగన్మోహన్, వైస్ ఎంపిపి ప్రతాప్‌రెడ్డి, జడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, సర్పంచి చలపతి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఫయాజ్‌అలీ, అమీర్, అమానుల్లా పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, ANANTAPURAMU.
A.S No. 44/2023

Between:
Dararu Ramakrishna @ Ramakrishnappa ...Appellant
AND
Dararu Venkataramudu & Others ...Respondans

NOTICE TO RESPONDANT 2,5,8 & 12

R2: Modepalli Narappa S/o Late Modepalli Narayana (Mangapatnam) R/at D.No:1/80, D.Cherlopalli Village, Bathalapalli Mandal,
R5: Besta Subbaram S/o Late Venkataramudu, R/at D.No:1/214, D.Cherlopalli Village, Bathalapalli Mandal,
R8:M.Ramanappa S/o Narayana, R/at D.Cherlopalli Village, Bathalapalli Mandal,
R12: Gorantla Chalapathy S/o Aswarthappa, R/at D.No:4/559, Gorantla Village and Mandal, Sri Sathya Sai Dist.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 21-02-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.R.K.MOHAN, ADVOCATE,
ANANTHAPURAMU. CELL: 9440787100

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానికానికి నా కక్షిదారు మేకల చెరువు రమణ S/o వెంకటాచలం డోర్.నెం:1/218, మేకల చెరువు, నంబులపూలకుంట మండలం,
శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి తరుపున తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు 24/07/2017 వ తేదిన కదిరి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు నందు క్రింది షెడ్యూలు ఆస్తి విషయమై రిజిష్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ, దీపక్ క్రిష్ణమూర్తి S/o Late క్రిష్ణమూర్తి వెంకటరమణ, లింగరాజుపురం, బెంగుళూరు నార్త్ బెంగుళూరు సిటీ, కర్నాటక రాష్ట్రం పేరుతో రిజిష్టరు చేయించి, షెడ్యూలు ఆస్తికి సంబంధించి దీపక్ క్రిష్ణమూర్తిని ఏజెంటుగా నియమించి, నా కక్షిదారు ప్రిన్సిపల్‌గా ఉంటూ, షెడ్యూలు ఆస్తిని అభివృద్ధి పరచడం, మంచి ధరకు విక్రయించడము, తదితర అధికారాలు అప్పగించినప్పటికీ, సదరు దీపక్ క్రిష్ణమూర్తి నిర్లక్ష్యం వహించి, షెడ్యూలు ఆస్తి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించినందున, నా కక్షిదారు తానే స్వయంగా షెడ్యూలు ఆస్తి పట్ల అజమాయిషి, అభివృద్ధి, విక్రయం తదితర పనులు చేసుకోదలచి, నా కక్షిదారు 24/07/2017 తేదిన కదిరి సబ్‌రిజిష్టారు ఆఫీసు నందు దీపక్ క్రిష్ణమూర్తి పేరుతో వ్రాయించిన రిజిష్టర్ జనరల్ పవర్ అటార్నీని రద్దు చేయవలెనని తలంపుతో 31/01/2024 వ తేదిన దీపక్ క్రిష్ణమూర్తికి లాయర్ నోటీసు పంపడమైనది. అందులో 12/02/2024 వ తేదిన దీపక్ క్రిష్ణమూర్తిని కదిరి సబ్‌రిజిష్టారు ఆఫీసుకు వచ్చి 24/07/2017 వ తేదిన రిజిష్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ డాక్యుమెంటు రద్దు పరచడానికి సహకరించిమని తెలియజేయడమైనది. అట్లు హాజరు కానిచో నీ పరోక్షంగానే 24/07/2017 వ తేది జరిగిన రిజిష్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని నా కక్షిదారు రద్దు దస్తావేజు ద్వారా రద్దు పరచగలడని తెలియజేయడమైనది.

షెడ్యూలు
శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి ఆర్॥ది॥ హిందూపురం మున్సిపల్ ఏరియా, మరియు టౌన్, హిందూపురం S.R.D లోని Govt Dry. S.No:100-2, Extent A.C.8.20 Cents, out of This A.C.1-50 Cents, out of 1/3rd Shere i.e, A.C.0-50 Cents.
Bounded by:
East : Mission Property and Guddam old Well
South : 95 Feet Width Road.
West : Double Road Leading to Municipal Office
North : Police Quarters and Mission Property
Date:6/2/2024, Kadiri
K.S.PRABHAKARA REDDY, B.Com., L.L.B, Advocate, Kadiri, Cell:9440284836

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
I.P.NO: 8/2023

Between:
సయెద్ మహమ్మద్ ఆరిఫ్ ...Petitioner
మరియు
షేక్ షబ్బీర్ అహ్మద్ మరియు ఇతరులు ...Respondents

R3: M.ఫయాజ్ బేగ్ S/o ఖాసీం బేగ్, residing at నిజాంవలీ, కాలనీ క్వార్టర్స్, కదిరి పట్టణము మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

పై పిటీషన్ లోని 3వ ప్రతివాదికి నోటీసులు

పై INCOLVENCY PETITION ను సయెద్ మహమ్మద్ ఆరిఫ్, పై కోర్టులో షేక్ షబ్బీర్ అహ్మద్ మరియు ఇతరులు పై దావా దాఖలు చేసి ఉన్నారు. పై INCOLVENCY PETITION లో 3వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ఘనమైన కోర్టు వారు 15/02/2024 వ తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు 15/02/2024 వ తేదిన ఉదయం 10:30 గంటలకు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై పిటీషన్‌ని మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:15/02/2024
స్థలం:కదిరి
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్.,
పిటీషనర్ తరుపు వకీలు, కదిరి.

In the Court of the Senior Civil Judge: Hindupuram
E.P.No:22/2020 in O.S.No:29/2016

Between
K.Somashekar Reddy ...Decree Holder
And
B.Ramachandra Reddy ...Judgment Debtor

Notice To The Judgement Debtor

To,
B.Ramachandra Reddy S/o B.Lakshmi Reddy, Hindu, Nonjireddypalli Village, Chagaleru Post, Chilamathur Mandal.
Sri Sathya Sai Dist.

పై నెంబరు కేసులో వాది అయిన కె.సోమశేఖర్ రెడ్డి నీ పైన ప్రాంసరీ నోటు బాకీ వసూలు నిమిత్తము పై తెలిపిన కోర్టులో పైన తెలిపిన కేసు వేసినారు. సదరి కేసు 15/02/2024 వ తేదిన నీవు హాజరు అవడానికి వాయిదా వేసినారు. కావున నీవు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా గానీ 15/02/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. నీవు హాజరు కాని యెడల నీ పరోక్షమున సదరి కేసును తీర్మానించడం అగునని తెలియజేయడమైనది.

(By Order of The Court)
జి.శ్రీనివాసరెడ్డి, ఎమ్.ఎ., బి.ఎల్.,
వాదితరుపు వకీలు, హిందూపురం సెల్:9440456570